# అందమే ఆనందం



**అందం !** దేవుడిచ్చిన అపురూప వరం. ప్రకృతి కాంత సృజనాత్మకతకి గొప్ప నిదర్శనం. అందం నయనానందకరం. కళ్ళున్న ప్రతీవాళ్ళూ అందాన్ని చూసి తరిస్తారు.



ఇంతకీ అందమంటే ఏమిటి ? కళ్ళకి ఇంపు గొలిపేది, హృదయాన్ని ఆహ్లాద పరిచేది. చూడగానే మనసుని అమందానంద డోలికల్లో తేలియాడించేది. అంతవరకూ బానే ఉంది. మరి ఎలా ఉంటే అందంగా ఉన్నట్టు ? ఈ ప్రశ్నకి మాత్రం సమాధానం లేదు.

బుజ్జి పాప బోసి నవ్వు చూస్తే ఎంత నయనానంద కరంగా ఉంటుంది ? వ
ఏరి ఆ పాప ముఖం బొద్దుగా ఉంటే అందమా ? సన్నగా ఉంటే అందమా ? ఎవరు తేల్చగలరు ? ఈడొచ్చిన ఆడపిల్ల ముఖం చూడండి. కోలగా ఉంటే అందమా ? గ
ుండ్రంగా ఉంటే అందమా ? బుగ్గలు నునుపుదేలి ఉంటే అందమా ? సొట్టలు పడితే అందమా ? ఎవరు తేల్చి చెప్పగలరు ?





కురుల సౌందర్యం సాఫీగా ఉంటే అందమా ? వంకీలు తిరిగితే అందమా ? ఎన్ని యుగాలైనా తేలని సమస్య ఇది. కులుకులొలికే వయ్యారి భామల్ని తీసుకోండి. సన్నగా పొడవుగా ఉంటే అందమా ? పొట్టిగా బొద్దుగా ఉంటే అందమా ? తెల్లగా ఉంటే అందమా ? ఎర్రగా ఉంటే అందమా ? గులాబి రంగులో ఉంటే అందమా ? మరి బ్లాక్ బ్యూటీల మాటేమిటి ?

అందం అనేది పైన చెప్పిన ఏ ఒక్క అంశంలోనూ లేదని గ్రహించాలి. చూసే కంటిని బట్టి, ఆ కంటి వెనుక నరాలతో అనుసంధానింపబడ్డ మెదడు నిర్మాణాన్ని బట్టీ, అది రిసీవ్ చేసుకునే శక్తిని నిర్ధారించే న్యూరాన్లను బట్టి ఉంటుందన్న విషయం గ్రహించాలి. ఒకే వ్యక్తికి ఒక దృశ్యం ఒకప్పుడు ఎంతో అందంగానూ, మరొకప్పుడు అతి సామాన్యంగానూ కనిపిస్తుంది. దృశ్యంలో ఎలాంటి తేడా లేదు. అంటే అందవ
ునేది ఆ దృశ్యంలో లేదన్న మాట. చూసే చూపులోనే ఉంది. ఆ సమయంలో మన మానసిక ప్రశాంతతని బట్టి కూడా ఉంటుంది.



***అందుకే డాబుసరి పెళ్ళి కొడుకుల్లారా, ఏ పెళ్ళి చూపుల్లోనూ అమ్మాయి అందంగా లేదన్న విషయాన్ని చెప్పకండి. ఆ అమ్మాయి రూపం మీ కంటినిర్మాణానికి అనువుగా లేదని మాత్రమే అర్థం చేసుకోండి.***